بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

Full Text of Friday Sermon Hazrat Khalifatul Masih V, 13 Nov 2026 (Telugu)

నిరాడంబరత, సాదాసీదా జీవన విధానం విషయంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన సేవకులైన హజ్రత్ అహ్మద్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పవిత్ర జీవిత చరిత్ర ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 13.11.2026 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టీల్‌ఫోర్డ్, (సిర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ ○ اَلۡحَمۡدُ لِلّٰہِ رَبِّ الۡعٰلَمِیۡنَ ○ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ ○ مٰلِکِ یَوۡمِ الدِّیۡنِ ○ اِیَّاکَ نَعۡبُدُ وَاِیَّاکَ نَسۡتَعِیۡنُ ○ اِہۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِیۡمَ ○ صِرَاطَ الَّذِیۡنَ اَنۡعَمۡتَ عَلَیۡہِمۡ غَیۡرِ الۡمَغۡضُوۡبِ عَلَیۡہِمۡ وَلَا الضَّآلِّیۡنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

గత ఖుత్బాలలో నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి నిరాడంబరమైన జీవన విధానానికి సంబంధించిన ఆదర్శవంతమైన విషయాలను ప్రస్తావించాను. నేడు, తమ యజమానిని అనుసరిస్తూ, వారి నిజమైన సేవకులైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితంలోని కొన్ని విషయాలను, సంఘటనలను ఈ సందర్భంగా మీ ముందుంచుతాను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా ఉపదేశిస్తున్నారు. ఈ అల్పునికి (నాకు) తెలియ జేయబడిన విషయం ఏమిటంటే ఈ వినయశీలుడు తన సాదా తనం, వినయం, అల్లాహ్ తఆలాపై నమ్మకం, త్యాగనిరతి, దైవ నిదర్శనాలు మరియు దివ్య కాంతుల రీత్యా యేసు యొక్క తొలి జీవితానికి ఒక నమూనాగా ఉన్నాడు. మరియు ఈ అల్పుని స్వభావం, మసీహ్ స్వభావం ఒకదానితో ఒకటి అత్యంత సారూప్యతను కలిగి ఉన్నాయి; అవి ఒకే రత్నపు రెండు ముక్కల వలె లేదా ఒకే చెట్టు యొక్క రెండు పండ్ల వలె ఉన్నాయి.

హుజూరె అన్వర్ ఇలా ఉపదేశించారు. ఒకసారి హుజూర్ అలైహిస్సలాం నడకకు బయలుదేరారు. దారిలో యేసు మరణం అనే అంశంపై చర్చ ప్రారంభమైంది. ఎవరో హుజూర్! ఇప్పుడు యేసు జాతి వారు (క్రైస్తవులు) కూడా ఆయన మరణాన్ని అంగీకరించారు కదా, ఇక ఈ విషయాన్ని వదిలేయండి అని అన్నారు. అందుకు హుజూర్ ఇలా బదులిచ్చారు: ఇంకా అందులో నుండి విషం స్రవిస్తూనే ఉంది, అంటే ఈ చర్చ ఇంకా ముగిసిపోలేదు. దాని తల చితకగొట్టేంత వరకు (అనగా ఈ తప్పుడు విశ్వాసపు మూలాన్ని పూర్తిగా అణచి వేసేంత వరకు) దాని ప్రాణం పోదు.

నడక సమయంలో హుజూర్ అలైహిస్సలాం చాలా వేగంగా నడిచేవారు, ఎంత వేగంగా అంటే, చాలామంది ఆయనను కలుసుకోవడానికి పరిగెత్తుకుంటూ వచ్చేవారు. కొన్నిసార్లు అలా పరిగెత్తుకుంటూ వచ్చేటప్పుడు ప్రజల కాళ్లు హుజూర్ అలైహిస్సలాం గారి చేతికర్రకు తగిలి, ఆ కర్ర కింద పడిపోయేది.

అయినప్పటికీ, ఆయన ఎన్నడూ ఎవరినీ ఏమీ అనేవారు కాదు.

ఇదేవిధంగా నడక సమయంలో ఎప్పుడైనా హజ్రత్ ఉమ్ముల్ మూమినీన్ మరియు ఇతర మహిళలు వెంట ఉంటే, హుజూర్ ఎంతో నిరాడంబరంగా మహిళలకు హితబోధలు చేసేవారు. ఒకోసారి చక్కగా పఠించే ఖారీ నుండి ఎంతో ఆడంబరం లేని వాతావరణంలో పవిత్ర ఖుర్ఆన్ పఠనం వినేవారు. నడకలో ఎవరూ తనకంటే ముందు నడవకూడదనే నియమం గానీ, ఎలాంటి తారతమ్యం గానీ ఉండేది కాదు. కొందరు గౌరవనీయులైన సహచరులు రజియల్లాహు తఆలా అన్హుమ్ ఇలా ప్రజలు ముందు నడవడం వల్ల దుమ్ము రేగుతోందని భావించేవారు; కానీ హుజూర్ అలైహిస్సలాం ఎన్నడూ దానిని పట్టించుకోలేదు. నడక సమయంలో ఎవరి కాలైనా తగిలి హుజూర్ అలైహిస్సలాం గారి చేతికర్ర కింద పడిపోయినా, లేదా చెప్పు కాలి నుండి ఊడిపోయినా, ఆయన అక్కడే ఆగిపోయేవారు కానీ అవతలి వ్యక్తికి అవమానంగా అనిపించకూడదనే ఉద్దేశంతో వెనక్కి తిరిగి కూడా చూసేవారు కాదు.

హజ్రత్ భాయీ అబ్దుర్రహ్మాన్ ఖాదియానీ గారు ఈ విధంగా వివరిస్తున్నారు. హజ్రత్ అఖ్దస్ అలైహిస్సలాం జీవితంలోని ఒక ప్రముఖమైన అంశం ఏమిటంటే, కృత్రిమమైన ఆడంబరాలతో మరియు నటనతో తన్ను తాను గొప్పగా లేదా ప్రత్యేకంగా చూపించుకునే అలవాటు ఆయనకు ఏమాత్రం ఉండేది కాదు.

ఒకసారి ఆయన 'చోలా బాబా నానక్ జీ' దర్శనం కోసం కొంతమంది సేవకులతో కలిసి డేరా బాబా నానక్‌కు విచ్చేశారు. అక్కడ ఒక మర్రి చెట్టు కింద బట్టలు పరిచి, హుజూర్ అలైహిస్సలాం జమాఅత్ మిత్రులతో కలిసి కూర్చున్నారు. పట్టణ ప్రజలు వచ్చినప్పుడు, చాలామంది మౌల్వీ ముహమ్మద్ అహ్సన్ గారే 'మసీహ్ మౌవూద్' అని పొరబడి ఆయనతో కరచాలనం చేయసాగారు. ఆ తర్వాత మౌల్వీ గారు వివరించి చెప్పడంతో, వారు హుజూర్ అలైహిస్సలాం వైపు దృష్టి సారించారు. ఇలాంటి సంఘటనలు ఆయన జీవితంలో అనేకసార్లు జరిగాయి.

హుజూరె అన్వర్ ఇలా ఉపదేశించారు. హుజూర్ అలైహిస్సలాం కూర్చునే విధానం అత్యంత నిరాడంబరంగా ఉండేది. హజ్రత్ మున్షీ ఇమామ్ దీన్ గారు 1894వ సంవత్సరంలో హుజూర్ అలైహిస్సలాం పవిత్ర హస్తాలపై బైఅత్ (ప్రతిజ్ఞ) చేశారు. బైఅత్ కోసం హుజూర్ అలైహిస్సలాం నన్ను 'బైతుల్ ఫిక్ర్' లోపలికి తీసుకెళ్లి, అక్కడ ఉన్న నులక మంచం కాలి వైపు భాగాన తాను కూర్చుని, నన్ను తల వైపు భాగాన కూర్చోబెట్టారని ఆయన వివరించారు.

హజ్రత్ చౌదరి బుడాఢ గారు ఇలా వివరిస్తున్నారు. ఒకసారి నేను ఖాదియాన్‌కు వచ్చినప్పుడు, కొత్త అతిథి గృహం లో కొత్త నులక మంచాలు వేసి ఉన్నాయి, వాటి మధ్యలో ఒక పాత మంచం కూడా ఉంది. హజ్రత్ అలైహిస్సలాం విచ్చేసి ఆ పాతది, విరిగిపోయిన నులక మంచంపై కూర్చున్నారు. అక్కడ మరో ఆరు ఏడుగురు వ్యక్తులు ఉన్నారు; వారందరినీ కూర్చోమని చెప్పారు. హుజూర్ అలైహిస్సలాం చిన్న, విరిగిపోయిన మంచంపై కూర్చుని ఉండగా మేము ఎలా కూర్చోగలమని మాకు ఎంతో సిగ్గుగా

అనిపించిందని వారు పేర్కొన్నారు.

హజ్రత్ ముఫ్తీ ముహమ్మద్ సాదిఖ్ గారు తమ బైఅత్ సంఘటనను ప్రస్తావిస్తూ ఇలా అన్నారు. హుజూర్ అలైహిస్సలాం నన్ను ఒక ప్రత్యేక గదిలోకి తీసుకెళ్లి, లోపలి నుండి తలుపు వేశారు. అక్కడ ఒక నులక మంచం వేసి ఉంది, దానిపై మేమిద్దరం కూర్చున్నాము. నా కుడి చేతిని హజ్రత్ అలైహిస్సలాం తమ చేతిలోకి తీసుకుని, పది నిబంధనలకు కట్టుబడి ఉండేలా నాతో బైఅత్ చేయించారు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పడక మరియు చాప నిరాడంబరతకు సంబంధించి అనేక ఉల్లేఖనాలను హుజూరె అన్వర్ వినిపించారు. ఆథమ్‌తో జరిగిన చర్చా కార్యక్రమం రోజులలో అనారోగ్యంతో ఉన్నప్పుడు సైతం హుజూర్ దిండు (మెత్త) గానీ, పరుపు గానీ లేని చాపపై విశ్రాంతి తీసుకునేవారు. నడుము వరకు ఆ చాపపై ఉండి, మిగిలిన పవిత్ర శరీరం నేలపైనే ఉండేది.

ఒకసారి కొందరు యువకులు హుజూర్ అలైహిస్సలాం బండిని గుర్రాలకు బదులుగా తామే లాగాలని నిర్ణయించుకున్నారు. హుజూర్ అలైహిస్సలాంకు ఈ విషయం తెలిసినప్పుడు ఇలా ఆదేశించారు. గుర్రాలను తిరిగి బండికి కట్టండి! మేము మనిషిని జంతువుగా మార్చడానికి ఈ లోకంలోకి రాలేదు; జంతువులను మనుషులుగా మార్చడానికి ఈ లోకంలోకి వచ్చాము. (అనగా ఆధ్యాత్మికంగా మార్చడానికి) ఈ ప్రస్తావన భవిష్యత్తులో కొనసాగుతుందని తెలిపిన అనంతరం, ఖుత్బా రెండవ భాగంలో హుజూరె అన్వర్ ఈ క్రింది దివంగతుల గురించి ప్రస్తావించి, వారి జనాజా గాయిబ్ (పరోక్ష అంత్యక్రియ) నమాజ్ చదివిస్తానని ప్రకటించారు:

(1) గౌరవనీయులైన అల్-హాజ్ షేఖ్ యూసుఫ్ ఉస్మాన్ కంబోలాయా గారు (ముబల్లిఘె సిల్సిలా, టాంజానియా) దివంగతులు టాంజానియా దేశస్థులు; నవంబర్ 6వ తేదీన 84 సంవత్సరాల వయస్సులో పరమపదించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. అల్లాహ్ దయవల్ల వీరు మూసీ. మురబ్బీగా టాంజానియాలోని వివిధ ప్రాంతాలలో సేవ చేసే భాగ్యం పొందారు.

(2) గౌరవనీయురాలైన అమతుష్షాఫీ గారు (కెప్టెన్ మహ్మూద్ అహ్మద్ ఖాన్ గారి సతీమణి) దివంగతురాలు హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారి మనుమరాలు, హజ్రత్ నవాబ్ అమతుల్ హఫీజ్ బేగం గారి మనుమరాలు (కూతురి కుమార్తె), మరియు సాహిబ్జాదా కర్నల్ మిర్జా దావూద్ అహ్మద్ గారి కుమార్తె. వీరు ఇటీవల 82 సంవత్సరాల వయస్సులో పరమపదించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. దివంగతురాలు మూసియా. కరాచీలో 'లజ్నా ఇమాఇల్లాహ్' శాఖలో స్థానిక అధ్యక్షురాలిగా మరియు కార్యవర్గ సభ్యురాలిగా కూడా సేవ చేసే భాగ్యం వీరికి లభించింది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అస్సాలిస్ రహిమహుల్లాహ్ వీరి నికాహ్ జరిపించినప్పుడు చేసిన ప్రసంగంలో ఇలా ప్రవచించారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ సంతానం కొరకు ఎన్నో గొప్ప ప్రార్థనలు చేశారు. కాబట్టి, కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో సంబంధం కలిగి ఉండటం గానీ, లేదా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మన

కోసం ప్రార్థనలు చేశారు కదా అని భావించడం గానీ సరిపోదు. ఈ ప్రార్థనల ఫలితంగా మనపై పడే బాధ్యతల పట్ల మనం శ్రద్ధ వహించకపోతే, ఈ ప్రార్థనలు మనకు ప్రయోజనకరంగా ఉండవు. ఈ ప్రార్థనల ఫలితంగా మనపై పడే ఆ బాధ్యతలను కూడా మనం నిర్వర్తించినప్పుడే, ఈ ప్రార్థనలు మనకు నిజమైన ప్రయోజనాన్ని చేకూరుస్తాయి.

ఆ తర్వాత హుజూర్ అలైహిస్సలాం ఇలా ఉపదేశించారు. షైతాన్ నుండి వారిని దూరంగా ఉంచుము (ప్రభూ), నీ సన్నిధిలో వారిని ఉంచుము! ఇందులో కూడా వారు మనకు ఈ విషయాన్ని గుర్తు చేశారు: అల్లాహ్ మార్గంలో కృషి చేసేవారిపై, ఆ కృషి హక్కును నెరవేర్చేవారిపై షైతాన్ ఆధిపత్యం ఉండదు. మీరు గనుక అలా చేస్తే, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ ప్రార్థన మీ విషయంలో అంగీకరించబడుతుంది.

ఈ హితబోధలను వివరించిన తర్వాత హుజూరె అన్వర్ ఇలా ఉపదేశించారు: ఇవి వారి పిల్లలకు, కుటుంబ సభ్యులకు, జమాఅత్ సభ్యులందరికీ కూడా అత్యంత ముఖ్యమైన హితబోధలు. వీటిని లోతుగా ఆలోచించాలి, ఆచరించాలి. ఇలా జరిగినప్పుడే మనం నిజమైన అర్థంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ (ప్రతిజ్ఞ) హక్కును కూడా నెరవేర్చినవారమవుతాము.

(3) గౌరవనీయులైన అబ్దుల్ రఫీఖ్ జద్రాన్ గారు (అమెరికా) దివంగతులు ఇటీవల 76 సంవత్సరాల వయస్సులో పరమపదించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. అల్లాహ్ తఆలా దయవల్ల వీరు మూసీ. దివంగతులు ఘానా దేశంలో 'నుస్రత్ జహాన్ పథకం' కింద సేవ చేసే భాగ్యం పొందారు.

(4) గౌరవనీయురాలైన సలీమా నసీమ్ గారు (దివంగత మిర్జా అబ్దుల్ హమీద్ గారి సతీమణి, మీర్‌పూర్ ఖాస్, సింధ్) దివంగతురాలు సియెర్రా లియోన్‌లో 73 సంవత్సరాల వయస్సులో పరమ పదించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్.

హుజూరె అన్వర్ దివంగతులందరి క్షమాపణ కొరకు, వారి ఆధ్యాత్మిక అంతస్తుల ఉన్నతి కొరకు ప్రార్థించారు మరియు వారి జనాజా గాయిబ్ (పరోక్ష అంత్యక్రియ) నమాజ్ నిర్వహిస్తామని ప్రకటించారు.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ۔ وَنَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔